రాగం :　　　　తాళం :　　　　గానం : సత్యయామిని

రచన : డా॥ డి. కామేశ్వరరావు　　　　సంగీతం : కె. రామాచారి

# 190. చినుకు

ప ॥ చినుకు చినుకు చిలిపి చినుకు – చిందులేసి కులుకుతోంది

వానా వెండి వానా

తళుకు తళుకు మెరుపులొలుకు తలపులేవో చిలుకుతోంది

లోనా గుండెలోనా

మిలమిలలాడే తారకలే – జలజలరాలే జల్లులుగా

గుసగుసలాడె కోరికలే – మనసును మీటె అల్లరిగా

మేఘమె పాడిన చిటాపటా స్వరాలతో ॥ చినుకు ॥

**చ ॥ 1** ఓ చినుకే చిరునవ్వుల్లోనా – మల్లెలు దోచెనా

ఓ చినుకే పెదవంచుల్లోనా – పగడము దాచేనా

తడిసిన చేమంతిగా – తనువును మెరిపించగా

ఒదిగే నా లోనా – ఎదిగే రాగానా

ఎదా పొదా ఒకేలా తోచే ॥ చినుకు ॥

**చ ॥ 2** ఓ క్షణమే హరివెల్లై పోదా – రంగుల లోకంలో లోనా

ఓ క్షణమే మెరుపల్లే రానా – విరిసే ప్రాయంలోనా

కురుల మబ్బు చాటుగా – విరులు తోట నవ్వగా

జగమే ఆడేనా – మనసే ఊగెనా

దివి, భువి సరాగాలాడె ॥ చినుకు ॥